# క్రీస్తు - తన పరిచర్య కొరకు సిద్ధపడుట

## పాటము - 11

దేవునితో మానవునికి ఉన్న పరిపూర్ణ సంబంధమును కోల్పోవుటకు కారణమైన ఆదాము యొక్క పాపము తర్వాత మానవుడు దేవునితో తిరిగి సమాధాన పడవలసిన అవసరము కలిగియున్నాడు. మానవుని పాపములు కడిగివేయబడాలి మరియు నేరము తొలగించబడాలి. కావున తగిన సమయములో పరిశుద్ధాత్మ వలన దేవుని కుమారుడు శరీరమును పొంది మనుష్యుల మధ్య నివసించెను. మానవ లైంగిక సంబంధము లేకుండా గర్భము ధరించునట్లు పరిశుద్ధాత్ముడు ఒక అద్భుతమును కలుగజేసాడు. దేవుని యొక్క అభిషక్తుడు అనగా మానవాళిని వారి పాపముల నుండి రక్షించుటకు భూలోకమునకు మెస్సయ్యను ఎలాగు పంపునో గబ్రియేలు దూత ద్వారా మరియకు, మరొక దూత ద్వార యేసేపునకు దేవుడు తెలియపరచబడింది. దీనిని గూర్చి ప్రజలు తమను ఎలా చూస్తారో లేదా ఇది జరుగుటలో ఇతరులు ఏమని అంటారో అని అనుకొనకుండా వీరిద్దరు దేవుని సేవకులుగా ఉండుటకు ఇష్టపడ్డారు. వారు కేవలము దేవునికి విధేయులైనారు కనుక దేవుని చేత వాడబడినారు.

"ఆయన మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను; అయితే ఆయన తమతో చెప్పిన మాట వారు గ్రహింపలేదు" లూకా 2:49-50.

ముప్పై సంవత్సరముల వయస్సప్పుడు, "ప్రజలందరును బాప్తీస్మము పొందినప్పుడు యేసు కూడా బాప్తీస్మము పొంది ప్రార్థన చేయుచుండగా ఆకాశము తెరువబడి; పరిశుద్ధాత్మ శరీరాకరముతో పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను. అప్పుడు - నీవు నా ప్రియ కుమారుడవు, నీ యందు నేనానందించుచున్నానని యొక్క శబ్దము ఆకాము నుండి వచ్చెను" లూకా 3:21.

యేసు బాప్తీస్మము పొందిన తర్వాత, "యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడై యొర్దానునది నుండి తిరిగి వచ్చి, నలువది దిములు ఆత్మచేత అరణ్యములో నడిపింపబడి; అపవాదిచేత శోధింపబడుచుండెను. ఆ దినములలో ఆయన ఏమియు తినలేదు. అవి తీరిన తరువాత ఆయన ఆకలిగొనగా" (లూకా 4:1-2). ఆయన

అపవాదితో శోధించబడిన తర్వాత నజరేతులోని తన ఇంటికి వెళ్ళాడు. వారి సమాజ మందిరములో లేఖనములను చదువుతూ, యెషయ 61:1-2 నుండి, మెస్సయ్య వచ్చునని దేవుని యొక్క వాగ్దానమునకు నెరవేర్పు తానేనని వారికి ప్రకటించాడు. కొద్ది కాలమైన తర్వాత తన సువార్త సందేశమును తన పునరుత్థానము తర్వాత ప్రకటించే వారిని ఎన్నుకొనుట మొదలుపెట్టాడు.

కాలము సంపూర్ణమైనపుడు, దేవుని కుమారుడు భూలోకమునకు వచ్చి మనుష్యుల మధ్య నివసించి తనను ఎరిగిన వారికందరికి మెస్సయ్యగా రుజువుపరచుకొని, మరియు మానవుని పాపముల కొరకు పరిపూర్ణ బలిగా సమర్పించుకొన్నాడు. తన పరిపూర్ణ భూలోక జీవితములో, పెద్ద జనసమూహముల మధ్య బహిరంగముగా ఆయన చేసిన అద్భుతములు మరియు బాప్తీస్మమిచ్చు యోహాను చేత చెప్పబడిన ప్రవచనముల నెరవేర్పుగా జరిగించాడు. అనేకమంది ఈ అద్భుతముల వలన మేలుపొందారు. వ్యతిరేకించినవారు, ఈర్ష్యపడినవారు మరియు కుట్రపన్నినవారు కూడా ఇవి జరిగినవని ఒప్పుకొనవలసిందే. వేషదారులైన మతనాయకులు మాత్రము వారి అధికారము మరియు ప్రతిష్ట కొరకు ఆయనను తిరస్కరించారు. అలాగు చేయడానికి వారి ప్రజలలో వారిని హెచ్చించే సొంత నియమాలను మరియు ఆచారములను కూడా అతిక్రమించారు.

ఆయన శిష్యులు ఆయన సందేశమును విన్నారు. ఆయన ఉపమానములు, ఇతర వివరణలు మరియు ఆయన అద్భుతములకు సాక్ష్యమిచ్చారు. మతనాయకులు వ్యతిరేకించిన విషయములు అనగా మరణము నుండి లేచిన వారిని గూర్చి మరియు గ్రుడ్డివారు చూడగలుగుటను, చెవిటివారు వినుటను గూర్చి ఆయన శిష్యులు సాక్ష్యమిచ్చారు. ఇంకను తెలుసుకొనుటకు అనేకమైన సంగతులున్నవని యేసు ఇలా చెప్పాడు, “నేను నీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినపుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులు మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును” యోహాను 16:12-14.

తాను ప్రార్థన చేసినట్లు తన పరిపూర్ణ బలియాగము కొరకు ఆయన సిద్ధపడుచున్నాడు; “యేసు ఈ మాటలు చెప్పి ఆకాశమువైపు కన్నులెత్తి యిట్లనెను

- తండ్రీ, నా గడియ వచ్చియున్నది. నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమపరచుము... చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమపరచితివి . . . లోకము నందు నీవు నాకనుగ్రహించిన మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరచితిని. . . . నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికిచ్చియున్నాను; వారా మాటలు అంగీకరించి, నేను నీ యొద్ద నుండి బయలుదేరి వచ్చితినని నిజముగా ఎరిగి, నీవు నన్ను పంపిరని నమ్మిరి గనుక" (వ.6-8) ". . . సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేను వారిని లోకమునకు పంపితిని. వారును సత్యమందు ప్రతిష్ఠచేయబడునట్లు వారి కొరకైన నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను" (వ 14-19). (యోహాను 17వ అధ్యాయము చదువుము).

సమాధానపరచుట, విడుదల మరియు పాపములకు క్షమాపణలను గూర్చిన దేవుని సందేశమును ఇచ్చే ఆయన పని దాదాపు ముగింపునకు వచ్చినది. కావున తగిన సమయములో యేసు పరిపూర్ణ బలిగా మానవుని పాపముల కొరకు తన జీవితమును అర్పించుట కొరకే ఆయన పరలోకములో ఉన్నత స్థలము విడిచి భూలకోమునకు వచ్చాడు.

"అంతట ఆయన - మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడియునవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటల నెరవేరినవని వారితో చెప్పెను. అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సు తెరచి; క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు; యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయున పేరట మారు మనస్సును పావక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను" లూకా 24:44-49.

"అయితే యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొుక్కయు కుమారునియొుక్కయు

పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు; నేను ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" మత్తయి 28:18-20. ఆదాము పాపము తర్వాత మొదటి సారిగా మానవుని పాపమునకు విడుదల కలిగి దేవునితో సమాధానపడుటకు ఇప్పుడు మార్గము ఏర్పడినది.

ప్రశ్నలు :

1. యేసు ఏ సమయములో భూలోకమునకు వచ్చాడు.
   a. .............. డిసెంబరు 25, అనగా క్రిష్టమస్ పండుగా లెక్కిస్తున్న రోజు
   b. .............. కాలము సంపూర్ణమైనప్పుడు లేదా తగిన సమయములో.
   c. .............. మనకు తెలియదు.
2. గబ్రియేలు కనబడిన తర్వాత, మరియ సంతోషించి, దేవుని కార్యము కొరకు సిద్ధపడినది కాని ప్రజలు ఏమనుకుంటారోనని యోసేపు బయపడి విడనాడాలనుకున్నాడు
   a. .............. సరిగ్గా దేవుని వంటివారుగా
   b. .............. ఊపిరి పీల్చుకొనే అన్ని జీవుల వలే
   c. .............. దేవుని యొక్క పోలికలో
3. అబ్రహాము, ఇస్సాకు, యాకోబు మరియు దావీదులకు దేవుడు చేసిన వాగ్దానమును ఎలా నెరవేర్చాడో క్రొత్త నిబంధన రచయితలు కొంతమంది యేసు వంశావళిని లిఖించారు.
   a. .............. అవును b. .............. కాదు
4. యేసు క్రీస్తు అనగా దేవుని కుమారుడని తెలియపరచుటకు ఎలాంటి రుజువులివ్వబడినవి?
   a. .............. అద్భుతములు b.............. యోహాను యొక్క సాక్ష్యము
   c. .............. దేవుని యొక్క నిర్ధారణ d.............. పైవన్ని
5. భూలోకములో ఉన్నప్పుడు యేసు బోధించిన సందేశమేమి?
   a. .............. విమోచనా పథకము b. .............. దేవునిచే పాపక్షమాపణ
   c. .............. దేవునితో సమాధానపడుట d. .............. పైవన్నీ

# క్రీస్తును గూర్చిన సాక్ష్యములు

## పాటము - 12

ప్రజలు యేసును మెస్సయ్యగా, క్రీస్తుగా, దేవుని కుమారుడుగా గుర్తించుటయే ఆయన భూలోక పరిచర్య యొక్క ముఖ్య ఉద్దేశ్యము. దానిని కొందరి సాక్ష్యముల ద్వారా నిజమని మనకు తెలుపబడినది.

### బాప్తీస్మమిచ్చు యోహాను

యోహాను మారుమనస్సును గూర్చిన బాప్తీస్మము (Baptizo అను గ్రీకు పదమునకు అర్థము ముంచుట) ను యూదులకు ప్రకటించుచుండెను మరియు యూదులందరు యోహాను యొద్దకు వచ్చి మారుమనస్సు కొరకు బాప్తీస్మము పొందుచుండిరి. "పంపబడినవారు పరిసయ్యులకు చెందినవారు; వారు నీవు క్రీస్తువైనను ఏలీయావైనను ఆ ప్రవక్తయైనను కాని యెడల ఎందుకు బాప్తిస్మమిచ్చు చున్నావని అతనిని అడుగగా; యోహాను నేను నీళ్లతో బాప్తిస్మమిచ్చు చున్నాను గాని నా వెనుక వచ్చుచున్నవాడు మీ మధ్య ఉన్నాడు; . . .   . . . మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగ చూచి ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల; నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు; ఆయన . . . నేను నీళ్లలో బాప్తిస్మమిచ్చుచు వచ్చితినని చెప్పెను. మరియు యోహాను సాక్ష్యమిచ్చుచు ఆత్మ పావురమువలె అకాశమునుండి దిగివచ్చుట చూచితిని; ఆ ఆత్మ ఆయన మీద నిలిచెను. . . . ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను. ఈయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితిననెను" (యోహాను 1:24-27; 29-34 చదువుము).

"ఆ సమయమున యోహాను చేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయ నుండి యోర్దాను దగ్గర నున్న అతని యొద్దకు వచ్చెను. అందుకు యోహాను నేను నీచేత బాప్తిస్మము పొందవలసినవాడనై యుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా? అని ఆయనను నివారింపజూచెనుగాని యేసు ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నదని అతనకి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను" మత్త. 3:13-15.

## పరిశుద్ధాత్మ బాప్తీస్మము

పరిశుద్ధాత్మ యేసుని గూర్చి ఈ కార్యము ద్వారా సాక్ష్యమిచ్చెను, "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను" మత్తయి 3:16.

## దేవుడు (తండ్రి)

"మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను" మత్త. 3:17, అని తండ్రి పరలోకము నుండి సాక్ష్యమిచ్చెను.

యేసు తన పరిచర్య ప్రారంభించుటకు ముందు నలభై రోజులు ఉపవాసమున్నాడు. చివరలో తాను శరీర బలహీనత స్థితిలో ఉన్నప్పుడు అపవాది యేసును శోధించి ఆటంకము కలుగజేసింది. అపవాది దీనిలో ఓడిపోయినప్పటికీ, అవకాశము కొరకు చూచుచూనే ఉన్నది. యేసు తన పరిచర్యను ప్రారంభించాడు. మొదటగా పన్నెండు మంది శిష్యులను ఎన్నుకొన్నాడు, ప్రజలలో తాను చేయు కార్యములకు మరియు బోధించబోవు సంగతులకు సాక్ష్యులుగా వారుండునట్లు ఎన్నుకొని, దేవుడు తనకు తోడుగా ఉన్నాడని చెప్పుటకు అనేక అద్భుతములను చేసాడు.

## ఆశ్చర్యకార్యములు, సూచనలు మరియు అద్భుతములు

ఆయన ధర్మ శాస్త్రములోను మరియు ప్రవక్తల విషయములలోను తర్బీదు పొందలేదు. అయినా నేర్చుకొన్నవారైన రబ్బీలవలే, శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులు మరియు మతనాయకుల వలే కాక, అధికారము కలవానిగా యేసు బోధించాడు. తన బోధలో ఆయన వీరినందరిని ఉద్దేశించి వేషధారులని, వారి మనస్సు, హృదయం మరియు వారి నడవడిక గ్రుడ్డిగా ఉన్నదని, వారు గర్వంలో, అవివేకంగాను, . ... ద్వేషంతోను ఉన్నారని మరియు సమాజములో వారి స్థాయికి తగినట్లు ప్రవర్తించడం లేదని వారిని గూర్చి మాట్లాడారు. ఆయన చేసిన అద్భుతకార్యము లన్నిటిని చూసి, దేవునిని మహిమపరచుటకు బదులు దయ్యమువలన కార్యములని వారు అన్నారు. మత్తయి 23వ అధ్యాయములో వారిని గూర్చి ఇలాగు తెలియజేసాడు.

3వ " . . . . వారు చెప్పుదురే గాని చేయరు"
5వ ". . . మనుష్యులకు కనబడు నిమిత్తము" తమ పనులన్నియు చేయుదురు
6వ "..విందులలో అగ్రస్థానములను సమాజ మందిరములలో అగ్రపీఠములను సంత వీధులలో వందనములను మనుష్యుల చేత బోధకులని పిలువబడుటయు కోరుదురు".
13వ "... అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీకు శాపము కలుగును"
16వ ". . . అయ్యో అంధులైన మార్గదర్శకులారా మీకు శాపము కలుగును.
33వ ". . . సర్ప సంతామా, నరకశిక్షను మిరేలాగు తప్పించుకొందురు?"

వారు ఆయనలో తప్పిదములను కనుగొని ఆయనను విమర్శించుటకు అనేక సార్లు ప్రయత్నించారు కాని ఓడిపోయారు. ఆయన అధికారమును గూర్చి సవాలు చేసారు కాని గెలవలేకపోయారు. లూకా 23 చదువుము.

## శిలువవేయడము

ఆయన దేవుని కుమారుడైన క్రీస్తు అని శిలువ కార్యము జరుగునప్పుడు సంభవించిన సంఘటనల వలన రుజువు పరచబడినది. మత్తయి27:50-52 చదువుము.

ఎ. చివరలో యేసు బిగ్గరగా ఒక కేకవేసి మరియు తన ప్రాణమును అర్పించాడు.
బి. అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రిందకు రెండుగా చిరిగినది.
సి. భూకంపము కలిగినది మరియు బండలు బద్దలయినవి.
డి. సమాధులు తెరువబడినవి మరియు అనేక మంది పరిశుద్ధులు సమాధులలో నుండి లేచారు. వారు సమాధులలో నుండి బయటకి వచ్చి, ఆయన పునరుత్థానుడైన తర్వాత పరిశుద్ధ పట్టణములోనికి ప్రవేశించి అనేక మందికి కనబడ్డాడు.

## రోమా సైనికులు

"శతాధిపతియు అతనితో కూడ యేసునకు కావలియున్న వారును, భూకంపమును మరియు జరిగిన కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడి నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి" మత్తయి 27:54.

## ఆయనకు సన్నిహితులైన అపోస్తలులు

అపోస్తులులు ఆయనను గూర్చి ఇలాగు సాక్ష్యమిచ్చుచున్నారు. "కాబట్టి యోహాను బాప్తిస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మనయొద్దనుండి

పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయు మనతో కలిసియున్న వీరిలో ఒకడు, మనతో కూడ ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట అవశ్యమని చెప్పెను". అపోస్తలులు కార్యములు 1:21-22. "జీవ వాక్యమును గూర్చినది, ఆది నుండి ఏది యుండెనో మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది నీకు తెలియజేయు చున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము . . ." 1 యోహాను 1:1-3.

## ప్రశ్నలు :

1. ఆయన బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను; అప్పుడు ఆకాశము నుండి ఒక శబ్దము ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని చెప్పెను.
   a. ............. అవును    b. ............. కాదు
2. యేసు అధికారముగల వాడుగా బోధించాడు, ఎందుకంటే ఆయన ఇతర రబ్బీల యూదుల పాఠశాలలో నేర్చుకొన్నాడు.
   a. ............. అవును    b. ............. కాదు
3. పరిసయ్యులు మరియు సద్దూకయ్యులను గూర్చి యేసు యేమన్నాడు?
   a. ............. గ్రుడ్డివారికి త్రోవ చూపువారు    b. ............. వేషధారులు
   c. ............. మంచివారు    d. ............. ఎ మరియు బి
4. యేసుకు సన్నిహితులైనవారు ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను గూర్చి, ఆయన మరణము, సమాధి మరియు పునరుత్థానము గూర్చి సాక్ష్యమిచ్చిరి.
   a. ............. అవును    b. ............. కాదు
5. యేసును గూర్చి సాక్ష్యము చెప్పినవారు
   a. ............. బాప్తీస్మమిచ్చు యోహాను    b. ............. పరిశుద్ధాత్మ
   c. ............. తండ్రి    d. ............. పైవన్నీ

# పరిచర్య - ప్రారంభము

## పాఠము : 13

యోహాను 1:1-4 నందు ఇలాగు చెప్పబడినది. “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను”.

కుమారుడైన దేవుడు, తండ్రైన దేవునితో మరియు పరిశుద్ధాత్మ దేవునితో పరలోకములో ఉన్న పరలోకమహిమైశ్వర్యములను విడిచి, మానవుని పాపము నిమిత్తము భూలోకమునకు వచ్చి నిర్దోషమైన బలిగా సమర్పించుకొన్నాడు.

మానవుని దేవునితో సమాధాన పరచుటకు ఒక పరిశుద్ధమైన బలి అవసరమైయున్నది. ఆయన బెత్లెహేమునకు వెళ్ళడము, ఐగుప్తునకు పారిపోవడము మరియు దేవుని దయలోను మరియు మానవుని దయలోను పెరగడము, నజరేతువారు ఆయనను వడ్లవాడైన యోసేపు కుమారుడని అనడము జరిగినవి.

పన్నెండు సంవత్సరముల వయ్యస్సులో ఆయన యెరూషలేములో ఉండుటకు నిర్ణయించుకొన్నాడు మరియు దేవాలయములో బోధకులను వింటూ వారిని అనేక ప్రశ్నలడిగి, వారి ప్రశ్నలకు సమాధానములు చెప్పుచున్నాడు. ఇరవై ఒక సంవత్సరముల తర్వాత జరిగిన ఆయన మరణము గూర్చి కుట్రపన్నిన నాయకులు బహుశా వీరిలో ఉండవచ్చు. యెరూషలేములో ఉండుటను గూర్చి యోసేపు, మరియలు యేసును ప్రశ్నించినప్పుడు, ఆయన ఇలా సమాధానమిచ్చాడు, “ఆయన - మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరు ఎరుగరా అని వారితో చెప్పెను”. లూకా 2:49 “అంతట ఆయన వారితో కూడ బయలుదేరి నజరేతునకు వచ్చి వారికి లోబడి యుండెను. ఆయన తల్లి ఈ సంగతులన్నిటిని తన హృదయముల భద్రము చేసికొనెను.యేసు జ్ఞానమందును, వయస్సునందును దేవుని దయయందును, మనుష్యుల దయయందును, మనుష్యుల దయ అందును వర్ధిల్లుచుండెను” లూకా 2:51-52.

ఆయన పరలోకమును విడిచి మరియు వాక్యరూపలో నుండి శరీరధారియై భూలోకములోనికి వచ్చిన ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ముప్పై సంవత్సరల వయస్సులో తన పరిచర్యను ప్రారంభించినాడు. యోహాను మారుమనస్సు నిమిత్తమైన బాప్తిస్మము ఇచ్చుచున్నపుడు యేసు ఆయన యొద్దకు వచ్చి అతని యొద్ద బాప్తిస్మము పొందుటను యోహాను ఇష్టపడలేదు, కాని ఆయన ఇలా చెప్పాడు, యేసు ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట తనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" మత్తయి 3:15-17, యేసు యొక్కబాప్తిస్మమునకు ముందు యోహాను చెప్పిన సంగతులను యేసు బాప్తిస్మమందు రుజువుచేసాడు. యేసు నలభైరోజులు ఉపవాసముండుటకు అరణ్యములోనికి కొనిపోబడి, అక్కడ అపవాది చేత మనవలే క్రింది శోధనలను ఎదుర్కొన్నాడు.

1. ఆహారము కొరకు ఆకలిగొనుట . . . శరీర కోరిక.
2. అధికారము కోరుకొనుట . . . . . . . జీవపు డంబము
3. వస్తువులను కోరుకొనుట . . . . . . . నేత్రాశ

ప్రతి శోధనలో ఆయన చాలా విధేయతతో ఓర్పుకలిగి యున్నాడు కాని పాపము చేయలేదు. ప్రతి సమయములో యేసు చెప్పిన మాట తాను తన తండ్రి యొక్క పనిచేయుట మరియు తండ్రి చిత్తము నెరవేర్చుటయేనని చెప్పిన సంగతులను మనము గమనించవచ్చును. మనము కూడా మన ఆలోచనలు మరియు నిర్ణయములు దేవుని చిత్తమును ఆధారము చేసుకొనునట్లుగా ఉండవలెను. పరిశుద్ధాత్మ చేత నడిపించబడిన అపోస్తలులు చెప్పిన సంగతులు యందు మనము చాలా జాగ్రత్త కలిగియుండవలయును. ఈ సంగతులు మనకు క్రొత్త నిబంధనలో వ్రాయబడి యున్నవి. సువార్త మనలను దేవునితో సమాధానపరచు సందేశమును మనకు తెలుపుచు మన పాపములకు క్షమాపన క్రీస్తు నందు కనుగొనుటకు అవకాశము కలిగించుచున్నది.

తనను భూలోకమునకు పంపిన తన తండ్రి యొక్క చిత్తమును జరిగించుట చేత యేసు తాను ఎదుర్కొన్న ప్రతి శోధనను సులువుగా జయించాడు. మనము దేవుని యొక్క పోలికలో సృష్టించబడ్డాము. కనుక మనకు కూడా ఇలాంటి విజయము పొందు అవకాశమున్నది. అది దేవునికి లోబడడము వలన మనకు కలుగును.

## ప్రశ్నలు :

1. యోహాను ప్రకారము ఆదియందు తండ్రైన దేవునితో ఎవరున్నారు?
   - a. .............. వాక్యము
   - b. .............. పరిశుద్ధాత్మ
   - c. .............. ఏ మరియు బి

2. కుమారుడైన దేవుడు, నిష్కళంకమైన బలియాగముగా, దేవునిపోలికలో చేయబడిన మానవుని దేవునితో సమాధాన పరచుట కొరకు ఆ మానవులచేత చంపబడుటకు భూలోకమునకు వచ్చాడు.
   - a. .............. అవును b. .............. కాదు

3. యోహాను చేత యేసు ఎందుకు బాప్తిస్మము తీసుకొన్నాడు?
   - a. .............. మోషే ధర్మశాస్త్రమును ఏకీభవించుటకు
   - b. .............. తన పాపములు క్షమాపణ కొరకు
   - c. .............. నీతి యావత్తు జరుగునట్లు లోబడినాడు.

4. యేసు అపవాది యొక్క కోరికలచేత ఈడ్వబడి అపవాది చేత శోధింపబడలేదు, ఎందుకంటే ఆయన మనుష్యుడు కాదు; అనగా రక్తమాంసములు కాదు కాని ఆత్మ స్వరూపియైనవాడు?
   - a. .............. అవును b. .............. కాదు

5. మన విశ్వాసము, నిర్ణయములు దేవుని చిత్తముపైన ఆధారముగా ఉంచుకొనుటకు మనము పరిశుద్ధగ్రంథమును శ్రద్ధగా చదవవలయును.
   - a. .............. అవును b. .............. కాదు

# క్రీస్తు - తండ్రి చిత్తమును జరిగించుట

## పాఠము : 14

బాప్తిస్మమిచ్చు యోహాను - యేసును గూర్చి దేవుని గొఱ్ఱెపిల్ల అని తన శిష్యులకు చెప్పాడు. యేసు  బాప్తిస్మము పొందినప్పుడు దేవుడు ఆయనను గూర్చి తన కుమారుడని మరియు ఆయన యందు తాను ఆనందించుచున్నానని చెప్పాడు యేసు యూదులకు దేవుని రాజ్యమును గూర్చి బోధించుచు, తన మాటలచేత అనేక అద్భుతకార్యములను చేసియున్నాడు. శత్రువులు సహితము ఆ సంగతులను కాదనలేకున్నారు. అవి జనముల ముందు చేయబడినవి, వాటిలో ఉదా: కొన్ని చేపలు మరియు కొద్ది రొట్టెలతో అనేక వేలమందికి ఆహారము పెట్టిన కార్యము మరియు ఒక సమాధి కార్యమును కూడా ఆపాడు. ఆయన ఒక విధవరాలి యొక్క బిడ్డను తిరిగి బ్రతికించాడు, గ్రుడ్డి వారిని మరియు కుష్టువ్యాధి గలవారిని స్వస్థపరచి వారి జీవితములను బాగుచేసాడు, ఆ పట్టణములోని వారందరు ఇవి జరుగుట చూచారు. ఆయన సమాధుల తోటలోనికి వెళ్ళి, అప్పటికే కుళ్ళిపోతున్న ఒక దేహమును సమాధిలో నుండి బ్రతికించాడు. ఆయన మాటలు మరియు అద్భుతములన్ని మేధావులకు మరియు సమాజములో పెద్ద నాయకులకు ఆయన దేవుని కుమారుడని రుజువుపరచినవి. వారు ఆయన యందు విశ్వాసముంచారు కాని యూదుల నాయకులు విశ్వసించలేదు వారు ఇంకా 'రుజువులు' కావాలన్నారు.

తన పరిచర్యలో, కొంతకాలమైన తర్వాత తాను పట్టబడుటను మరియు శిలువ వేయబడుటను గూర్చి తన శిష్యులకు, ప్రత్యేకముగా పన్నెండు మందికి చెప్పడము మొదలుపెట్టాడు. భూలోకములో పరిచర్య మొదలు పెట్టిన సమయము నుండి, పరిచర్యలోని అన్ని కార్యములు జరుగబోయే శిలువ కార్యమునకు అనుగుణముగానే కూర్చబడినవి. అపవాది యొక్క తల, హవ్వ యొక్క సంతానము చేత ఇలా నలుగగొట్టబడును.

- ఆయన పరిపూర్ణ విధేయత చేత
- ఆయన మరణము అనగా పాపము కొరకు పరిపూర్ణ బలియాగము
- ఆయన పునరుత్థానము, అనగా మరణము మరియు సమాధి నుండి విజయము పొంది దేవునితో సమాధానమునకు మార్గము ఏర్పరచబడినది.

- ఆయన సమాధిలో నుండి జయించి లేచాడు.

ఆయన ఆజ్ఞలలోని, తన ప్రణాళికలోని ఉద్దేశములు మనము పూర్తిగా అర్థము చేసుకొన్నా లేకపోయినా మన విధేయతను కోరుచున్నాడు. కయీను అర్పణలకంటే హేబేలు అర్పణను దేవుడు ఎందుచేత సంతోషించాడు? ఒక పెద్ద ఓడ ఎందుకు అనేక సంవత్సరములు నిర్మించబడవలసిన అవసరమేమి? ఎందుకు గుమ్మపు తలుపుల మీద రక్తము పూచి వారి మొదటి కుమారుని సంహరించకుండా తప్పించబడినది? విషసర్పముచేత చనిపోయిన వారిని బ్రతికించుటకు ఎందుకు ఇత్తడి సర్పము నెత్తవలసి వచ్చెను? బహుశా దేవుని ఉద్దేశ్యమేమో పూర్తిగా మనకు తెలియవచ్చు లేదా తెలియకపోవచ్చు కాని మనము దేవుని ఆజ్ఞలకు లోబడవలయును. దేవుని యందు పూర్ణ నమ్మకము మరియు విధేయత కలిగి దేవుని ఆజ్ఞలకు లోబడవలయును. మానవుని పరిమితమైన మనస్సునకు కష్టముగా ఉన్నా, వారు దేవుని మాటలయందు నమ్మకముంచుటకు స్పందించవలయును.

కనుక, ఆయన మన పాపములకొరకు పరిపూర్ణ బలియాగముగా అర్పించుకొనుటకు పూర్ణవిధేయతతో యెరూషలేమునకు వెళ్ళుచున్నాడు. యూదులు యేసును చంపుటకు ఆయన మీద కుట్ర, ద్వేషము కలిగి, అసహ్యించుకొని, మరియు ఆయన ఎడల గర్వముతో వ్యవహరించుచూ, ఆయనను చంపుటకు కుట్రపన్ని పట్టుకొనుటకు ఒకరిని కొనుక్కొన్నారు. రోమా న్యాయాధిపతి ఆయనను నిరపరాధిగా తీర్పిచ్చాడు, కాని యూదల సంతోషము కొరకు యేసును చంపుటకు ఒప్పుకొన్నాడు. యేసు ఇష్టపూర్వకముగానే తన జీవితమును మానవుని యొక్క పాపముల కొరకు పరిపూర్ణబలిగా సమర్పించి, మానవులందరు ఆయన యందు విశ్వసించి లోబడుట ద్వారా దేవునితో వారిని సమాధానపరచుటకు మార్గము ఏర్పరచాడు.

ఆదాము పాపము ద్వారా దేవుని నుండి పతనమైన మానవుడు తిరిగి రక్షణ పొందుట దేవుని ప్రణాళిక. దేవుడు క్రీస్తునందు తన చిత్తమును జగత్తుపునాది వేయబడకముందే నిర్ణయించి అది జరిగించుటకు క్రీస్తును లోకమునకు పంపించి ఈ లోకమంతటికి సమాధాన సువార్తను బయలుపర్చాడు. ఎఫెస్సీ 1:36; రోమా 8:28-29; యోహాను 17:5 లేఖనములను చదువుము.

అదే సమాధాన సందేశము

ప్రశ్నలు :

1. ఆయన పరిపూర్ణతయందు మనము విశ్వసించి పూర్తిగా అర్థము చేసికొన్నను లేకపోయినా, ఆయనకు లోబడుటకు దేవుడు మన యొద్ద నుండి విధేయతను కోరుచున్నాడు ?

   a. ............. అవును b. ............. కాదు

2. యెరూషలేమునసకు తిరిగి వెళ్ళితే ఆయన మరణించునని ఎరిగి యేసు దానికొరకే అక్కడకు వెళ్ళాడు. అందుకే ఆయన భూలోకమునకు వచ్చాడు

   a. ............. అవును b. ............. కాదు

3. యేసు క్రీస్తు దేవుని కుమారుడని రుజువు పరచుటకు ఏ కార్యములు యేసు చేత చేయబడినవి.

   a. ............. అద్భుతములు

   b. .............. బాప్తీస్మమిచ్చు యోహాను సాక్ష్యము

   c. .............. తనను గూర్చి తాను చెప్పిన యేసుమాటలు

   d. .............. పైవన్నీ

4. యేసు తన పరిచర్య చివరలో యెరూషలేమునకు వెళ్ళుటకు కారణము.

   a. .............. పస్కా కొరకు శిష్యులు అడిగినందున

   b. .............. ప్రతి ఒక్కరు వెళ్ళాలని రోమా ప్రభుత్వము చెప్పినందున

   c. .............. ఆయన దేవుని కుమారుడని రుజువుపరచుటకు

   d. .............. మానవుని కొరకు పరిపూర్ణబలిగా అర్పించుకొనుట కొరకు

5. పిలాతు, రోమా అధికారి, ఆయనను నిరపరాధిగా పేర్కొన్నాడు

   a. ............. అవును b. ............. కాదు

# సువార్త సందేశము

## పాఠము - 15

ప్రేమ, దయ, శాంతి, యదార్థత మరియు సత్యము అను దేవుని లక్షణాలతో మానవుని దేవుడు సృష్టించాడు. తోటను కాయుటకు మరియు మంచి చెడుల తెలివినిచ్చు వృక్షఫలములను తినవద్దని ఆయన నరునికి ఆజ్ఞాపించాడు. నిజానికి దేవుని స్వభావమైన మంచిని గూర్చి మానవునికి మాత్రమే తెలుసు. మంచి అన్నది అపవాది లక్షణం కాదు. మానవుడు దేవునిచే ఆజ్ఞాపించబడ్డాడు అనగా మానవునికి ఆలోచించడము, కారణం కనిపెట్టడము మరియు నిర్ణయం తీసుకొనుటకు సామర్థ్యం కలిగియున్నదని తెలుస్తుంది. ఒక అబద్ధమును నమ్మడము మరియు దానిని అనుసరించుటకు ఎంచుకొనుటలో మానవునికి ఎన్నుకొనే సామర్థ్యము ఉన్నదని రుజువగుతుంది. ఈ విధముగా దేవునిపై మానవుని తిరుగుబాటు వలన అపవాది అతని మీద అధికారము చేసినందున అది మరణమునకు దారితీసింది. కనుక మనుష్యుల పాపములను తీసివేయుటకు మరియు మరణము మీద అధికారము కొరకు ఒక విమోచకుడు అవసరమైయున్నాడు. కావున మానవుల యొక్క పాపములను తీసివేయుట మేకల యొక్కయు, గొర్రెల యొక్కయు రక్తము వలన సాధ్యము కాదు. హెబ్రి. 10:14

విడుదల క్రీస్తునందు కనుగొనగలము. అది ఎలాగనగా క్రీస్తు సువార్త ద్వారా మానవునికి విడుదల కలుగును. ఆ క్రీస్తు సువార్త సందేశము యొక్క సంగ్రహమేమనగా :

- ఆదియందు వాక్యముండెను. ఆయనే యేసుక్రీస్తు, అభిషేకింపబడిన మెస్సయ్య.
- ఆ వాక్యము శరీర ధారియైన మన మధ్య నివసించెను.
- క్రీస్తు నందు ఏ పాపము లేదు.
- సిలువపైన మరణమునకు ఆయన లోబడ్డాడు.
- సాతాను బంధములనుండి మనిషిని విడుదల చేసి పాపము వలన మరణమును జయించునట్లు దేవుడు ఆయనను మరణము నుండి లేపాడు.

- క్రీస్తు ఎక్కడనుండి వచ్చెనో అక్కడికి అనగా పరలోకమునకు ఎక్కి వెళ్ళెను.

- ఆయన రక్తము ద్వారా ఎవరు పాప క్షమాపణ పొందుదురో వారి విశ్వాసములో నిలచి ఉన్నట్లైతే నిత్యజీవము పొందుదురని ఆయన ప్రకటించాడు.

ఆయన యందు మనం సమాధాన పరచబడ్డాము. యేసు ఇలా చెప్పెను, "నేనే జీవమును, మార్గమును, సత్యమునైయున్నాను నా ద్వారా తప్ప ఎవరును తండ్రి యొద్దకు రాడు" యోహాను 4:16, మరియు మనము ఆయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట. ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.1యోహాను5:3

## ఒక రక్షకుడొచ్చునని ప్రవచించబడినది :

అబ్రహాము ద్వారా భూమియందు జనములన్నియు ఆశీర్వదించబడునని దేవుని మాటను 4వ పాటములో తెలుసుకొన్నాము. దేవుడు దావీదును గూర్చి చెప్పుచూ "అతడు నా నామఘనత కొరకు ఒక మందిరమును కట్టించును; అతని సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను;" 2 సమూయేలు 7:13 మరియు యెషయ ఇలా ప్రవచించాడు "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును" యెషయ 7:14. అనేక వందల సంవత్సరముల తర్వాత గబ్రియేలు దూత కన్య మరియతో, ఆమె ఒక కుమారుని కనునని చెప్పింది మరియు "ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను " లూకా 1:31-33

## రక్షకుని గూర్చిన సాక్ష్యము

గబ్రియేలు దూత మెస్సయ్య యొక్క జననము గూర్చి ప్రకటించాడు. బాప్తిస్మమిచ్చు యోహాను ఇలా సాక్ష్యమిచ్చాడు "అతడు ఎరుగననక ఒప్పుకొనెను; క్రీస్తును కానని ఒప్పుకొనెను." యోహాను 1:20 చదువుము.

యోర్దాను నదిలో ఆయన బాప్తీస్మము పొందునపుడు, యోహాను ఇలా చెప్పాడు "మరియు - ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయునయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" మత్తయి 3:17

తన స్వగ్రామము నజరేతులోని సమాజ మందిరములో యేసు, యెషయా గ్రంథము నుండి చదివాడు, "ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతి కియ్యబడెను; ఆయన గ్రంథము విప్పగా - ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను, చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగుని)ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు అని వ్రాయబడిన చోటు ఆయనకు దొరకెను. ఆయన గ్రంథము చుట్టి పరిచారకునికిచ్చి కూర్చుండెను." లూకా. 4:17-20

యేసు ఈ ప్రవచన వాక్యములను ధృడపరచుటకు అనేకమంది రోగులను, గ్రుడ్డివారిని, మూగవారిని స్వస్థపరిచాడు, మరియు మరణించిన వారిని మరణము నుండి లేపాడు, ఒకరిని మరణించి శిథిలమగుచున్న దేహము నుండి లేపాడు. ఈలాగున ఆయన శక్తి మరియు అధికారము కలిగి దేవుని కుమారునిగా మరియు మనుష్య కుమారునిగా రుజువు పరిచాడు.

మానవుని నుండి పాపమును తొలగించుటకు ఒక పాపము లేని బలి అవసరమైయున్నది. కావున, క్రీస్తు తన భౌతికమైన శరీరమును దానికి బలిగా అర్పించాడు. శిలువ యందు మరణించి, సమాధి చేయబడి మరియు తిరిగి లేచుట ద్వారా దేవుడు, యేసు యొక్క బలి అర్పణను అంగీకరించాడు మరియు దేవుని రూపములో నుండి తన సృష్టిలో ఒక భాగమైన రక్తమాంసముల దేహముతో భూలోకములో ఉండుటకు నిర్ణయించబడినది. ఇదంతా ఎందుకు అవసరమైనది? ఎందుకంటే, యేసు దేవుని కుమారుడని, పాపమును క్షమించుటకు శక్తి మరియు అధికారము కలిగియున్నాడని, క్రీస్తునందే సర్వమానవాళి పాపములకు క్షమాపణ ఉన్నదని మానవులు తెలుసుకొనవలయును.

జనసమూహములు ఆయన బోధలను విన్నారు కాని అర్థము చేసుకొనలేదు. వారు వారి యొక్క ఆచారముల నుండి చాలా వేరుగా విన్నారు. ఆయన బోధ ఒక

ప్రేమ సందేశము. ఆయన బోధను గూర్చి లేఖనములలో ఇలా తెలుపబడినది.

లూకా 19:10 "నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను". మత్తయి 11:28 "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును". 2 పేతురు 3:9 "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడైయున్నాడు". అపోస్తులుల కార్యములు 4:11-12 "ఇల్లు కట్టువారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే; ఆ రాయి మూలకు తలరాయి ఆయెను". ఎఫెస్సీ 1:6-9 "ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటునుబట్టి, ఆయన తన దయాసంకల్పముచొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను". కావున మానవునికి పాప విమోచన క్రీస్తునందు కనుగొనగలము. కనుక మనకు మంచివార్త, అనగా క్రీస్తు యేసు సువార్త సందేశము నందు పాప విమోచన కలుగుట ఈలాగున బయలు పరచబడుచున్నది.

1 కొరింథి 15:1-4 "మరియు సహోదరులారా నేను మీకు సువార్తను మీకు తెలియపర్చుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి . . . నా కివ్వబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిబొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను".

ప్రశ్నలు :

1. మానవుల పాపముల కొరకు పరిపూర్ణ బలిగా అర్పించుకొనుట కొరకు దేవుని కుమారుడైన యేసు మానవ రూపములో భూలోకమునకు వచ్చాడు.

   a. ............. అవును   b. ............. కాదు

2. యేసు సర్వాధికారము మరియు దేవుని శక్తి కలిగియున్నాడనుటకు ఆధారము లేదా రుజువులు లేవు.

   a. ............. అవును   b. ............. కాదు

3. రక్షణ ఎక్కడ కనుగొనగలము

   a. సంప్రదాయములందు   b. యేసు క్రీస్తు నందు

   c. మోషే యందు   d. పోప్పు నందు

4. సువార్త సందేశమనగా, క్రీస్తు జీవితం, మరణం, సమాధి, పునరుత్థానం మరియు పరలోకమునకు వెళ్ళుట, మనకు పాపక్షమాపణ కలిగించి మనలను దేవునితో సమాధానపరచుట.

   a. ............. అవును   b. ............. కాదు

5. తండ్రి యొద్దకు వచ్చి ఆయనతో సమాధానము పడుటకు మనకు చాలా మార్గములు ఉన్నవి.

   a. ............. అవును   b. ............. కాదు

# క్రీస్తు - తన సంఘమును స్థాపించుట

## పాటము - 16

యేసు తన భూలోక పరిచర్య కాలములో, తన శిష్యులను ఇలా అడిగాడు, "అందుకాయన మీరైతే నేను ఎవడని చెప్పుకొనుచున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు, నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురు - ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను." మత్తయి 16:15-18. సంఘము అను పదమునకు గ్రీకు బాషలో ఎక్లీషియా (ekklesia) అని చెప్పబడి యున్నది; దీని అర్ధము - 'పిలువ బడినవారు', అనగా ఒక గుంపు లేక ప్రత్యేకముగా మతసంబంధమైన ఒక సమాజము (యూదుల సమాజమందిరము లేక భూమి మీద క్రైస్తవుల కూడిక లేక పరలోకములో పరిశుద్ధులు లేక ఈ రెండు) (స్ట్రాంగ్స్ గ్రీకు / హెబ్రీ నిఘంటువు). ఆయనను దూషిస్తున్న గుంపు సమక్షములో జరిగిన ఒక విచారణలో వ్యతిరేకమైన తీర్పు తర్వాత, రోమా ప్రభుత్వము దేవుని కుమారుని శిలువ వేసారు. ఆయన మీద నేరము మోపబడి, నేరస్తుని వలే, రాజులకు రాజు నజరేయుడైన యేసును శిలువకు బంధించారు. వేషధారులైన ఆ యూదులు, మతనాయకులు ఆయనను దూషించారు మరియు శిలువ జరుగుట చూచి వారు సంతోషించారు.

ఆయన మరణించునప్పుడు ముందుగా మూడు గంటలపాటు యెరూషలేము అంతట చీకటి కమ్మినది. యేసు మరణించునప్పుడు  ముందు చెప్పిన సంగతిని యోహాను ఇలా చెప్పుచున్నాడు, యోహాను 10:19-20 "ఈ మాటలను బట్టి యూదులలో మరల బేధము పుట్టెను. వారిలో అనేకులు వాడు దయ్యము పుట్టినవాడు, వెఱ్ఱివాడు; వాని మాట ఎందుకు వినుచున్నారనిరి".

భూమి వణికినది మరియు బండలు బద్దలైనవి. చనిపోయిన అనేక మంది పరిశుద్ధులు సమాధులలో నుండి లేచారు (యేసు పురుత్థానము తర్వాత వారు పట్టణములో ప్రవేశించి అనేక మందికి కనబడ్డారు). రోమా సైనికులు కూడా జరిగిన దానిని బట్టి ఏదో జరుగుచున్నదని గుర్తించి, పిలాతు ఆయన శిలువ మీద వ్రాసినట్లు

ఇలా చెప్పారు. "ఈయన నిజముగా దేవుని కుమారుడు". ఈ సంగతిని బట్టి యూదులు ఆయనను నేరస్తుడుగా చేసారు. అయితే ఈ విషయములు మరుగునపడక అనేకమందిని ఇప్పుడు తెలుసుకొనియుంటారు మరియు ఆయనను తిరస్కరించి శిలువ వేసిన మతనాయకులు ప్రత్యేకముగా ఆయన దేవుని కుమారుడని ఇప్పుడు తెలుసుకొనియుంటారు. అయితే ఈ సంగతులను వారు ఎలా వివరించగలరు? వారు ఆయనను నమ్ముటకు ఇష్టపడలేదు గనుక ఆ సంగతులను వివరించలేరు.

కాని అపవాది యేసును సమాధిలో బంధించలేదు కనుగ దేవుడు ఆయనను మూడవ దినమున తిరిగి లేపాడు. కాని భూలోకములో యేసు యొక్క పరిచర్య ఇంకా పూర్తికాలేదు. ఆయన సన్నిహితులకు ఇంకా అనేక రుజువులు చూపి నిరూపించుటకు ఆయన అనేక మందికి కనబడ్డాడు మరియు ఏర్పరచుకొన్న శిష్యులైన ఆ సాక్షులకు ఆయన చివరగా కనబడి సూచనలను ఇచ్చాడు, "అయితే యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి;తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను". మత్తయి 28:18-20.

అపోస్తులుల కార్యములు 2:37 నందు పేతురు చెప్పినట్లు "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపోస్తులను అడుగగా", అనగా ఆనాడు వారికి అవకాశము ఇచ్చినట్లు నేడు మనకు కూడా దేవుడు అవకాశము ఇచ్చుచున్నాడు. పేతురుతో వారు ఎలా స్పందించారో గమనించండి, అలా స్పందించడానికి నీవు కూడా ఆలోచించు. ఆయన పరలోకమునకు వెళ్ళిన పది రోజుల తర్వాత, పెంతకోస్తు పండుగ దినమున అపోస్తులుల కార్యములు 2 అధ్యాయములో లిఖించబడినట్లు యేసు ఒక సంఘమును స్థాపించాడు. ఆ సంఘము, "క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘము" అపోస్తులుల కార్యములు 20:28, "ఆ సంఘమునకు ఆయనే శిరస్సు" కొలస్సి. 1:18, "ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది" ఎఫెస్సి. 1:23.

ప్రశ్నలు :

1. క్రీస్తు పాపము లేని తన శరీరమును మానవుల పాపము కొరకు పరిపూర్ణ బలిగా అర్పించాడు.

   a. ............. అవును  b. ............. కాదు

2. రక్షణ పొందిన వారు అనగా క్రీస్తు శరీరములోనికి చేర్చబడినవారు జీవముగలిగిన దేవుని మందిరముగా దేవుని చిత్తమును జరిగించుదురు. ఒక సంస్థవలె కాదు.

   a. ............. అవును  b. ............. కాదు

3. యేసు స్థాపించిన సంఘము అనగా, లోకములోని పాపము నుండి ఆయన మాటలకు లోబడిన వచ్చిన వారి యొక్క సమూహము.

   a. ............. అవును  b. ............. కాదు

4. క్రీస్తు యొక్క సంఘమునకు పునాది ఎవరు?

   a. ............. అపోస్తులులు

   b. ............. దేవాలయము & సమాజ మందిరము

   c. ............. దేవుని కుమారుడైన క్రీస్తు

5. క్రీస్తు శరీరము అనగా క్రీస్తు సంఘములోనికి ప్రజలు ఎలా చేర్చబడుదురు?

   a. ............. వారసత్వము వలన

   b. ............. సభ్యుల ఓటు వలన

   c. ............. దేవుని చేత

# బైబిలు నందున్న వ్యక్తుల నిర్ణయములు

## పాఠము - 17

మనము ప్రతి రోజు కొన్ని నిర్ణయాలు తీసుకొంటాము, వాటిలో కొన్ని తిరిగి మరలా రోజూ జరిగేవి ఉంటాయి, వాటిలో తినడము, ధరించడము, నడవడము మరియు మాట్లాడడము అన్నవి కొన్ని విషయములు. మానవుని ఇలాంటి నిర్ణయాలు వలన కొన్ని సందర్భములలో ఊహించని సంతోషము, ఆనందము కలుగును మరియు ఇతరులకు వాటియందు నిరుత్సాహము మరియు తలనొప్పులు కూడా కలుగును. కొన్ని సమయాలలో మన కుటుంబ బంధాలు నిలుపుకొనుట కొరకు కొన్ని పెద్ద నిర్ణయాలు తీసుకొంటాము. అవి మతపరముగానో లేక ఉద్యోగముతోనో ముడిపడి చావు బ్రతుకుల మధ్యలోని మన జీవితము నిలుపుదలకు సంబంధించి ఉండును. కొంత మంది వ్యక్తులు చెడు నిర్ణయాలు మరియు కొందరు మంచి నిర్ణయాలు తీసుకొంటారని మనందరికి తెలుసు. అది మంచిదైన లేదా చెడ్డ నిర్ణయమైనా సరే వాటి వాటికి ఫలితములను ఉండును. గ్రంథంలోని కొందరు వ్యక్తులు తీసుకున్న అలాంటి నిర్ణయాలలో నుండి కొన్ని ఉదాహరణలు ఇక్కడ చూడవచ్చును.

| నిర్ణయములు | వాటి ఫలితములు |
|---|---|
| తినవద్దన్న ఫలమును ఆదాము మరియు హవ్వలు తిన్నారు | మరణము, ఏదేను నుండి బయటకు, మరియు దుఃఖము కలిగినవి |
| అంగీకరించబడని అర్పణలను కయీను అర్పించాడు | దేవుడు అతనిని తిరస్కరించాడు |
| కయీను తన తమ్ముడుని చంపాడు | ముద్రవేయబడి దేశదిమ్మరియైనవాడు |
| నోవాహు ఓడను కట్టాడు | నీతిమంతుడుగా ఎంచబడ్డాడు, మానవాళిని కాపాడినాడు |
| అబ్రహాము తన కుమారుని బలిఇవ్వడము | వాగ్దానములు పొందాడు |

| | |
|---|---|
| మోషే దేవుని వెంబడించాడు | ఒక గొప్ప జనాంగమునకు నాయకుడైనాడు |
| దేవుని పనిలో ఉపయోగపడుటకు మరియ ఇష్టపడినది | మన కొరకు బలియైన యేసునకు జన్మనిచ్చినది |
| ధనము కొరకు యూదా యేసును అప్పగించాడు | ఆత్మహత్య చేసుకొన్నాడు |
| పౌలు మారుమనస్సు పొంది, లోబడి బాప్తీస్మము పొందాడు | అన్యజనులకు అపోస్తలుడైనాడు |

ఆయనను సంతోషపరచుటకు మరియు ఆయనకు లోబడుటను అర్థము చేసుకొని దేవుని జనములో ఎదుగుటకు సంబంధించిన అనేక అవకాశలలో మనము ప్రతి రోజు సంబంధము కలిగియున్నాము. క్రింది విషయములను గమనించుము:

- మన వ్యాపారములలో, కుటుంబము మరియు ఆత్మీయ జీవితములో మనము నిజాయితీగా ఉంటామా? ఉంటున్నామా?
- మనకు మనము, కుటుంబ సహకారితో మరియు పిల్లలకు నమ్మకముగా ఉంటామా? ఉంటున్నామా?
- మన మనస్సును, కన్నులను మరియు నాలుకను అదుపులో ఉంచుకొంటామా? ఉంటున్నామా?
- మనము విధేయత కలిగి మరియు దేవుని ఆజ్ఞలకు లోబడి దేవునితో సమాధానపడుతున్నామా? ఉంటున్నామా?

మన నిర్ణయాలు వాటి వలన ఎదురయ్యే ఫలితములను మంచిగానో లేక చెడుగానో ఎదుర్కొంటున్నాము. మానవుని యొక్క ఆలోచనలు విరోధముగా ఉంటే వాటి ఫలములు కూడ దేవునికి విరోధముగా ఉండును. మనుష్యులు కల్పించిన పద్ధతులు కూడ అలాంటివే, "ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశముల బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" అని యెషయా మిమ్మును గూర్చి ప్రవచించిన మాట సరియే అని వారితో చెప్పెను. మనుష్యుల ఆచారములు, ఆలోచనలు, నిర్ణయముల వలన దేవుని వాక్యమును నిర్లక్ష్యము చేయకూడదు. మత్తయి 15:6-9 చదువుము.

ప్రశ్నలు :

1. మన జీవితంలో ప్రతి నిర్ణయము ఒక పెద్ద నిర్ణయము

a. ............. అవును b. ............. కాదు

2. తరచుగా మన నిర్ణయములు ఫలితములు మన జీవితములను ప్రభావితము చేయును.

a. ............. అవును b. ............. కాదు

3. అవిధేయతను ఎన్నుకొన్న సందర్భములలోని ఫలితములు బాధాకరంగాను, దుఃఖముగాను మరియు విధేయతను ఎన్నుకొన్న సందర్భములలో అది వారికి సంతోషము, ఆనందమును తెచ్చునని బైబిలు నందున్న వ్యక్తుల వలన తెలియుచున్నది.

a. ............. అవును b. ............. కాదు

4. ఆదాము - హవ్వల నిర్ణయమునకు ఎలాంటి ఫలితము జరిగినది.

a. ............. దుఃఖము మరియు మరణము

b. ............. బాగా అభివృద్ధి పొందారు

5. పౌలు యొక్క నిర్ణయ ఫలితము

a. ............. అన్యజనులకు అపోస్తులుడైనాడు

b. ............. యూదామత నాయకుడైనాడు

c. ............. యూదుల పాఠశాలలో రబ్బీఅయినాడు

# యేసును దేవుని కుమారుడుగా నమ్ముట

## పాఠము - 18

మారుమనస్సును గూర్చి ప్రకటించిన యేసే ఇలాగు కూడా ప్రకటించాడు:

"బ్రతికి నాయందు విశ్వాస ముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా? అని అతనిని నడిగెను" యోహాను 11:26

"కాలము సంపూర్ణమైయున్నది. దేవుని రాజ్యము సమీపించి యున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను" మార్కు 1:15

"అంతట యేసు బిగ్గరగా ఇట్లనెను నాయందు విశ్వాస ముంచువాడు నాయందు కాదు నన్ను పంపినవానియందే విశ్వాసముంచుచున్నాడు. నన్ను చూచువాడు నన్ను పంపినవానినే చూచుచున్నాడు. నాయందు విశ్వాసముంచు ప్రతివాడు చీకటిలో నిలిచి యుండకుండునట్లు నేను ఈ లోకమునకు వెలుగుగా వచ్చియున్నాడు. ఎవడైనను నా మాటలు వినియు వాటిని గైకొనకుండిన యెడల నే నతనికి తీర్పుతీర్చను; నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు గాని లోకమును రక్షించుటకే వచ్చితి. నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడకొకడు కలడు; నేను చెప్పినమాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును. ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేదు; నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞా యిచ్చియున్నాడు. మరియు ఆయ ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను" యోహాను 12:44-50.

"యేసు ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపని వాడు నా మాటలు గైకొనడు; మీరు వినుచున్న మాట నా మాట కాదు, నన్ను పంపిన తండ్రిదే" యోహాను 14:23-24.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము

పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" యోహాను 3:16.

"అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" మత్తయి 28:18-20

మనము దేవునిపోలికలో సృష్టించబడ్డాము, నిర్ణయములు తీసుకొనుటకు మరియు పనిచేయుటకు సామర్థ్యము ఇవ్వబడియున్నది. ప్రవచనములు మరియు వాటి నెరవేర్పులను కూడా మనము చూసాము. మానవుని దేవునితో సమాధానపరచుకొనుటకు దేవుడు ఒక మార్గము, ఒక పద్ధతిని, మరియు ఒక ప్రణాళికను ఏర్పరచినది కూడా చూసాము. భక్తిహీనత మరియు పాపముల నుండి తిరుగుటకు, యేసు మారుమనస్సును గూర్చి ప్రకటించాడు. ఆయన మనకు ప్రేమను, మంచితనమును మరియు యదార్థతను బోధించాడు. భూలోకమునకు దిగివచ్చిన మెస్సయ్య అనగా క్రీస్తు ఆయనేనని నమ్ముటకు విశ్వాసమును బోధించాడు. ఆయనే మన పాపములకు పరిపూర్ణబలి. ఆయన ఆజ్ఞలకు లోబడిన ఎడల అది ఆయన యందు మన విశ్వాసమును తెలుపును.

ఆయన బోధ అధికారము వలన కలిగియున్నది. నిజానికి, ఆయన పునరుత్థానుడైన తర్వాత సర్వాధికారము ఆయనకు ఇవ్వబడినది. చూచిన దానికంటే లేదా వినిన దానికంటే ఆయన బోధ ప్రత్యేకముగా ఉన్నది, అది తోటి మానవునిలో మార్పు కలిగిన వైఖరిని కోరుచున్నది. జీవిత శైలిలో ఒక మార్పు తెచ్చే దేవుని ప్రేమే ఆయన సందేశము.

"మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే. దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" 1 యోహాను 5:3

"మనమాయన ఆజ్ఞల ప్రకారము నడుచుటయే ప్రేమ; మీరు మొదటి నుండి వినిన ప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆజ్ఞ". 2 యోహా. 1:6

“ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలతలేకుండ ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును” యోహాను 3:34

“జీవ వాక్యమును గూర్చినది, ఆది నుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రి యొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమునుగూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము” **1 యోహాను 1:1-2**

## ప్రశ్నలు :

**1.** యేసునకు సర్వాధికారమున్నది ?

a. .............. అవును b. .............. కాదు

**2.** ఒక వ్యక్తి యేసునందు విశ్వసించవచ్చు. కాని యేసు కోరినవాటిని చేయవలసిన అవసరములేదు, లోబడనవసరము లేదు.

a. .............. అవును b. .............. కాదు

**3.** యేసు ఇలా బోధించాడు

a. .............. నాపై విశ్వాసము మాత్రమే ఉంచుము.

b. .............. విశ్వసించి, జీవితమును మార్చుకొని మారుమనస్సు పొందుము.

c. .............. శిష్యులనుగా చేసి మరియు వారికి బాప్తిస్మమిచ్చుట.

d. .............. a & b e. .............. b & c

**4.** దీని యందు ఒక మార్పును మన వైఖరిలో యేసు కోరుచున్నాడు.

a. .............. సొంత విషయము b. .............. పొరుగువాని గూర్చి

c. .............. దేవుడు d. .............. పై వన్నీ

**5.** యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు అపోస్తలుడైన యోహాను ఏమి చెప్పాడు?

a. .............. ఆయనను నేను చూసాను b. .............. ఆయనను విన్నాను

c. .............. ఆయనను తాకిచూసాను d. .............. పైవన్నీ

# విధేయత - ప్రేమకు రుజువు

## పాటము - 19

దేవుని యందు విశ్వాసముంచునట్లు యేసు ప్రేమ, విశ్వాసమును గూర్చిన సందేశమును బోధించాడు, లోకము యొక్క మార్గములు మరియు పాపముల నుండి మన జీవిత శైలిని మార్చుకొని, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మునితో సమాధానపడుటకు ఆయన ఆజ్ఞలకు లోబడవలెను.

ప్రేమ వలన వచ్చిన విధేయత దానితో ఒప్పందము వలన కలిగినది కాదు లేదా అదే మంచి ప్రత్యామ్నాయము కాదు. విధేయత నీ మీద బలవంతముగా ప్రయోగించబడదు లేదా ఆర్థిక సహాయముల వలనా కాదు. కోరబడినది, మనవి చేయబడినది, అకారణముగా, లేదా అవసరము లేకుండా ప్రేమ ప్రదర్శించబడును. విధేయత కలిగిన ప్రేమ స్వేచ్ఛగా కలిగే ఒక క్రియ, ఎందుకంటే నీవు ప్రేమించు వారు కోరునది మరియు వారిని నీవు సంతోషపరచవలెను.

ఈలాంటి విధేయతను గూర్చి అనేక ఉదాహరణలను మునుపటి పాటములలో గమనించాము వాటిలో కొన్ని :-

- నిర్దష్టమైన కొలతలతో ఓడను నిర్మించుటను నోవాహు అనేక సంవత్సరములు పనిచేసాడు.
- జలప్రళయము తర్వాత, ఆరిన నేలమీదకు తిరిగి అడుగుపెట్టినప్పుడు నోవాహు ఒక బలిపీటమును కట్టి, బలిని అర్పించాడు. దేవునిపైన ప్రేమతో దీనిని చేసాడు.
- అబ్రహాము తన మందలోని మగ వాటినన్నిటినికి సున్నతి చేయించాడు
- మానవ మాత్రముగా ఆలోచనచేస్తే దానికి కారణము ఏదీ లేదు, గాని కేవలము దేవుడు దానిని చేయమని చెప్పాడు.
- తన ఒక్కగా నొక్క వాగ్దాన కుమారుని అబ్రహాము కొండమీదకు తీసుకెళ్ళి అతనిని బలియిచ్చుటకు బలిపీఠము కట్టాడు. మానవుని ఆలోచనల్లో ఇది ఒక హత్య కావున ఒక సాధారణ మానవుడు ఇలాంటి పనిని చేయడు,

కాని దేవుని యందు అబ్రహామునకు కలిగిన పరిపూర్ణ నమ్మకమును బట్టి ఇది చేసాడు.

ఫరో మరియు అతని సైన్యము తరుముతుండగా ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రమునొద్దకు వచ్చినప్పుడు భయపడ్డారు. ఇశ్రాయేలీయులు సముద్రమును దాటడానికి ఇక్కడ ఏదైనా మాయ జరుగుతుందని ఎవరైనా ఊహించగలరా? కాని, మోషే తన విశ్వాసము, మరియు తను ప్రేమించు దేవునిపై తనకున్న నమ్మకమును బట్టి లోబడినాడు కనుక వారు దాటుటకు సముద్రము దారినిచ్చింది.

యేసు చేసిన అద్భుతకార్యములన్నీ మరియు మూడు సంవత్సరములు ఆయన యొక్క బోధలన్నీ ఆయన దేవుని కుమారుని రుజువు పరచినవి. చివరి సమయంలో ఆయన యెరూషలేము తట్టు ముఖము తిప్పాడు. యూదులు, రోమా సైనికుల సహాయముతో ఆయనను చంపుదరని ఎరిగి కూడా అక్కడికి వెళ్ళుటకు నిర్ణయించుకున్నాడు. ఆయన ఇష్టపూర్వకముగానే తన ప్రాణమునిచ్చుటకు యెరూషలేమునకు వెళ్ళాడు. ఇందుకొరకే ఆయన పరలోకమును విడిచి భూలోకమునకు వచ్చాడు. తన యెదుట ఉన్న శిలువ మరణమము గూర్చి తన పరిపూర్ణ విధేయత, ఆయన చేసిన ప్రార్థన యందు కనబడుచున్నది. మత్తయి 26:42.

ప్రభువైన యేసు, తన తండ్రియైన దేవునిని ప్రేమించాడు కనుక ఆయనకు విధేయుడై తండ్రి చిత్తమును జరిగించాడు. అలాగుననే అపోస్తులులు ప్రభువును ప్రేమించారు గనుక ప్రభునకు, ఆయన మాటలకు విధేయులైనారు. కావున మనము కూడా నిజముగా దేవుని ప్రేమించుచునట్లైతే ఆయన లేఖనములలో చెప్పబడిన సందేశములకు లోబడవలయును. ఆయనను ప్రేమించుచూ లేఖనములకు లోబడకపోతే మనము సత్యమును జరిగించలేము.

కావున, మనము దేవునితో సమాధానపడుటకు మనము లోబడవలసిన అవసరము వచ్చినప్పుడు, అందులో ఏకారణములేనప్పటికి ఆయనను మనము ప్రేమిస్తున్నాము గనుక ఆయనకు లోబడాలి. యేసు వలే “నీ చిత్తము జరుగునుగాక!” చెప్పినట్లుగా మనము లోబడవలెను.

ప్రశ్నలు :

1. మనము ఒకరి యెడల ప్రేమ కలిగియున్నామంటే వారు కోరిన వాటిని చేయడము ఎందుకంటే

   a. .............. ఇదే మంచిపని అని మనము అనుకుంటాం.

   b. .............. అన్ని ప్రత్యామ్నాయాలలో ఇదే మంచిదనుకొంటాం.

   c. .............. మనము ప్రేమించే వారిని ఇది సంతోషపరుస్తుంది.

2. కుటుంబ ఒత్తిడిలు, ఆర్థిక లేదా రాజకీయ సహాయాలు, భయములు లేదా బహుమానములు వలన ప్రేమను పొందవచ్చు.

   a. .............. అవును b. .............. కాదు

3. ఆయనను పట్టుకొంటారని ఎరిగియుండియు పస్కాను ఆచరించుటకు యేసు యెరూషలేమునకు వెళ్ళెను.

   a. .............. అవును b. .............. కాదు

4. రక్షణను గూర్చి యేసు యొక్క బోధకు మన స్పందన ఆయన, కోరినదై యుండవలెను.

   a. .............. అవును b. .............. కాదు

5. యేసు యొక్క ఆజ్ఞలకు లోబడకపోయినను ప్రతి ఒక్కరు దేవునితో సమాధానపరచబడగలరు, ఎందుకంటే మానవులందరి కొరకు యేసు మరణించాడు.

   a. .............. అవును b. .............. కాదు

# క్రీస్తు స్థాపించిన సంఘముతో ప్రజలు చేర్చబడ్డారు

## పాటము - 20

### మొదటి సభ్యులు

యేసు తన తండ్రితో ఉండుటకు తిరిగి పరలోకమునకు వెళ్ళుటకు ముందు "క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలోనుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేర మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను. మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను" లూకా. 24:46-49. "అప్పుడు వారు ఒలీవల వనమనబడిన కొండనుండి యెరూషలేమునకు తిరిగి వెళ్లిరి ఆ కొండ యెరూషలేమునకు విశ్రాంతిదినమున నడవదగినంత సమీపమున ఉన్నది" అపోస్తులుల కార్యములు 1:12.

యేసు పరలోకమునకు ఎక్కిపోయిన పది రోజుల తర్వాత, యెరూషలేము నందు 120 మంది మేడపైగదిలో కూడుకొన్నారు. పరిశుద్ధాత్మ వారి మీదికి దిగిరాగ వెంటనే వారు వారికి తెలియని అన్యభాషలు మాట్లాడసాగిరి. ఆ చోటునకు జనులు గుంపులుగా కూడివచ్చారు. అపోస్తులులు, శిలువ వేసిన మెస్సయ్యను గూర్చి చెప్పి, "మారుమనస్సు మరియు పాప క్షమాపణ గూర్చి" ప్రసంగించారు.

### పెంతకోస్తు దిము

యూదుల యొక్క ప్రశ్నకు పేతురు ఇలా బదులిచ్చాడు. పేతురు, "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు

బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి" అపోస్తలుల కార్యములు 2:38, 40, 41.

## సమరయులు మరియు సీమోను

అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించు చుండగా వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి. అప్పుడు సీమోను కూడ నమ్మి బాప్తిస్మము పొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచకక్రియలను గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతినొందెను. అపోస్తలుల కార్యములు 8:12-13; 18, 20-22.

## ఐతియోపియుడైన నపుంసకుడు

కందాకే క్రింద మంత్రియైన నపుంసకుడు క్రీస్తును గూర్చిన సువార్తను విని, ప్రభువునందు బాప్తీస్మము పొందాడు. "అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసునుగూర్చిన సువార్త ప్రకటించెను వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను." అపోస్తలుల కార్యములు 8:30-31; 35-38.

## తార్సువాడైన పౌలు

అతడు - ప్రభువా, యిదిగో నేనున్నాననెను. అందుకు ప్రభువు - నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికి వెళ్లి, యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అనువానికొరకు విచారించుము, ఇదిగో అతడు ప్రార్థన చేయుచున్నాడు. . . . . . అతడు అననీయ అను నొక మనుష్యుడు లోపలికివచ్చి, తాను దృష్టిపొందునట్లు తలమీద చేతులుంచుట చూచి యున్నాడని చెప్పెను . . . అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచి సౌలా, సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టి పొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు . . . అప్పుడే అతని కన్నుల నుండి పొరలవంటివి రాలగా దృష్టికలిగి, లేచి బాప్తిస్మము పొందెను, తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను. పిమ్మట అతడు దమస్కులోనున్న శిష్యులతో కూడ కొన్ని దినములుండెను వెంటనే

సమాజమందిరములలో యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి ప్రకటించుచు వచ్చెను. అపోస్తలుల కార్యములు 9:11-12, 17-20 చదువుము.

## కొర్నేలి

అందుకు పేతురు మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను వీళ్ళకు ఆటంకము చేయగలడా అని చెప్పి యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమయొద్ద ఉండుమని వారతని వేడుకొనిరి. అపోస్తలుల కార్యములు 10:44-48.

## లూదియా

అప్పుడు లూదియయను దైవభక్తిగల యొక స్త్రీ వినుచుండెను ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైర పట్టణస్థురాలు. ప్రభువు ఆమె హృదయము తెరచెను గనుక పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను . . . . ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందినప్పుడు, ఆమె - నేను ప్రభువు నందు విశ్వాసము గలదానని మీరు యెంచితే, నా యింటికి వచ్చియుండుడని వేడుకొని మమ్మును బలవంతము చేసెను. అపోస్తలుల కార్యములు 16:14-15

## ఫిలిప్పిలోని శతాధిపతి

అతడు దీపము తెమ్మని చెప్పి లోపలికి వచ్చి, వణకుచు పౌలుకును సీలకును సాగిలపడి వారిని వెలుపలికి తీసికొనివచ్చి అయ్యలారా, రక్షణపొందుటకు నేనేమి చేయవలెననెను. అందుకు వారు ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి అతనికిని అతని ఇంటనున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించిరి. రాత్రి ఆ ఘడియలోనే అతడును, అతని ఇంటివారును, వారందరును బాప్తీస్మము పొందిరి. అపోస్తలుల కార్యములు 16:29-38.

## సమాజమందిరపు అధికారియైన క్రిస్పు

శతాధిపతి వాక్యము విని క్రీస్తునందు విశ్వాసించి బాప్తీస్మం ద్వారా రక్షణ పొందాడు. "అతనికి అతని ఇంటనున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించాలి. రాత్రి ఆ గడియలో అతడు వారిని తీసికొనివచ్చి, వారి గాయములు కడిగెను. వెంటనే అతడును అతని ఇంటివారందరును, బాప్తీస్మము పొందిరి". అపోస్తలులు కార్యములు 16:32-33.

## యోహాను శిష్యులు

అపొల్లో కొరింథులో నున్నప్పుడు జరిగినదేమనగా, పౌలు పైప్రదేశములలో సంచరించి ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? . . . . వారు పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. అప్పుడతడు అలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా వారు యోహాను బాప్తిస్మమునుబట్టియే అని చెప్పిరి. అందుకు పౌలు యోహాను తన వెనుక వచ్చువానియందు, అనగా యేసు నందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారు మనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను. వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి. అపోస్తలుల కార్యములు 19:1-5

పౌలు రోమాలోని క్రైస్తవులకు వ్రాస్తున్నాడు, మరియు సువార్తకు లోబడిన ప్రజలందరికి

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగల వారమైయుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము" రోమా. 6:3-6.

ప్రశ్నలు :

1. పెంతెకోస్తు దినము పరిశుద్ధాత్మను ఆయన వారి మీద కుమ్మరించినప్పుడు మూడు వేల మంది బాప్తీస్మము పొంది రక్షణ పొందారు.

   a. .............. అవును b. .............. కాదు

2. మారు మనస్సుపొంది బాప్తీస్మములు పొందవలెనని పెంతకోస్తుదినమున పేతురు ప్రకటించాడు:

   a. .............. అద్భుత కార్యములు చేయు సామర్థ్యము కొరకు
   b. .............. రోమీయుల నుండి విడుదల కొరకు
   c. .............. పాప క్షమాపణ పొందుట కొరకు

3. పరిశుద్ధాత్మ నేరుగా కుమ్మరించబడడము ద్వారా తార్సు వాడైన పౌలు అపోస్తలలుడుగా మారాడు.

   a. .............. అవును b. .............. కాదు

4. ఫిలిప్పు ఐతియోపీయ మార్గములో వెళ్ళునప్పుడు నీళ్ళను ఒక పాత్రలో తీసుకొని నపుంసకుని తలమీద పోసి అతనికి బాప్తీస్మము ఇచ్చెను.

   a. .............. అవును b. .............. కాదు

5. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన వారిని గూర్చి రోమా పత్రికలో పౌలు ఈలాగు తెలిపాడు

   a. .............. మరణములోనికి బాప్తీస్మము
   b. .............. ఆయన పునరుత్థానములో సాదృశ్యము
   c. .............. నూతన జీవము కలిగియుండుట
   d. .............. పైవన్నీ